


అక్కపెద్ది
వెంకటేశ్వరశర్మ

**గభాల్న ఆమె చీర కొంగుని ధొరకబుచ్చుకున్నాడాయన, పెద్దరికపు ముసుగులోంచి బయటపడుతూ...**

ఆయన అందించిన ప్లాస్టిక్ కవర్‌ని తెరుస్తూనే విస్తుపోయిందామె. ఆశ్చర్యంతో ఆమె కళ్ళు పెద్దవయినయ్!

ఫ్రంట్ ఓపెన్ ఉండే ట్రాన్స్‌పరెంట్ 'బ్రా' అది!

బాగా ఖరీదుండె ఉంటుంది. అదికాదామె ఆలోచిస్తోంది.. మామగారు తనకి 'బ్రా'ని తెచ్చియివ్వటంలో అంతరార్థం ఏమిటి? అదేంటో చూచాయగ అర్థంకాగానే ఆమె ముఖం ఎర్రగా కందిపోయింది.

"ఏబిడ్స్‌లో ఓ షాప్ షోకేస్‌లో చూశాను. చాలా బావుంది. నువు తొడుక్కుంటే యింకా బాగుంటుందని కొనేశాను. సరిగ్గా నీ సైజ్ ఆఖరి వదాన్ని కావాలనే నొక్కి పలికాడు శివరావు.

నీలవేణి సిగ్గుతో అవమానంతో కుచించుకుపోయింది. అసహ్యంగా తన సైజుల గురించి ఆబగా చూస్తూ మాట్లాడుతూన్న మామగారు...! అలాంటి పెద్ద మనిషిని తనకి రక్షణగా పెట్టి దేశంకాని దేశం పోయిన భర్తని తలుచుకుని బాధగా నిట్టూర్చిందామె.

"ప్చ్... ఎన్నాళ్ళు ఏ కోరికలూ లేకుండా ఉంటావ్. వాడు రావటానికెలాగూ రెండేళ్లు పడుతుంది. ఈలోగా మంచి చీరైనా కట్టుకోకుండా, పట్టెడు పువ్వులైనా పెట్టుకోకుండా గడపాలంటే కష్టం కాదూ... అందుకే..."

చివ్వున తలెత్తి వినురుగా లోపలికెళ్ళిపోయింది నీలవేణి.

అది మొదలు...

ఆకలిగొన్న పులిలా శివరావు కళ్లు నీలవేణి శరీరంలో అణువణువునీ దాహంగా తడమటం మొదలైంది.

రాత్రిళ్లు తలుపులేసుకుని పసివాడు కరుచుకుని పడుకున్నా పగళ్లు ఆయన ఎదురుగా మసలంటేనే నరకంగా అన్పిస్తోందామెకి.

పాతికేళ్ల యవ్వనంలో నిండుపట్టున ఉండటం వలన నిగారించిన నీలవేణి శరీరం మిసమిసా మెరిసిపోయేది. ఆర్నెల్లుగా భర్తకి దూరంగా ఉన్న కోడలిని ఎలాగైనా లొంగ దీసుకోవాలనే కాంక్షతో గుటకలు మింగే శివరావు క్రమంగా తన ప్రయత్నాలని ముమ్మరం చేశాడు.

నీలవేణి పుట్టినరోజు నాడు స్వయంగా ఓ గిఫ్ట్ పేకెట్‌ని తెచ్చియిచ్చాడు. ఆయన వాలకం నచ్చకపోయినా కాదనే ధైర్యం లేని నీలవేణి సంశయిస్తూనే అడిగింది.

"ఏముంది లోపల?"

"నువ్వే తెరిచి చూసుకో" నవ్వాడు శివరావు.

లోపలున్న పేకెట్‌ని తెరిచి చూడగానే నీలవేణి గుండె మండిపోయింది.

'వి' షేప్‌లో ఉన్న త్రీపీస్ కట్ డ్రాయర్, ట్రాన్స్‌పరెంట్ నైటీ, ఫోమ్ బ్రా ఉన్నయ్ ఆ పేకెట్‌లో!

"నీ కోసమే.. మావాడు వచ్చాక వేసుకుంటే సినిమా హీరోయిన్‌లా ఉంటావ్. ఆ డ్రస్‌లో నిన్ను చూడటానికి మావాడికి రెండు కళ్లూ చాలవు"

"మా వాడికి" అనే ముసుగులో ఆయనలో కాంక్ష బుసలు కొట్టడం స్పష్టంగా అర్థమవుతోంది నీలవేణికి.

పొంగుకొస్తున్న కన్నీళ్లని దిగమింగుకుంటూ వంటింట్లోకి పరిగెత్తింది. నూటిగా అడగకపోయినా ఆ ముసలి పీనుగ తనని మచ్చిక చేసుకోవడానికి చేసే ప్రయత్నాలు జుగుప్సనీ కంపరాన్నీ పుట్టిస్తున్నయ్.

చేతినిండా డబ్బులు ఆడుతూండటంతో స్నోలూ, క్రీమ్సూ... పౌడర్లూ... లంగాలూ... చీరలూ.. మేక్సీలూ వద్దన్నా కొని పడేసేవాడు. చీకటి పడితేచాలు యిల్లంతా యింటిమేట్ అగర్‌బత్తీల పరిమళాలతో నిండిపోయేది.

ఎవరికీ అనుమానం రాకుండా ఆ అగర్‌బత్తీలని దేవుడి పటం ముందుంచేవాడు. తనే బేరం చేసి వాకిట్లోకి పూలవాడు రాగానే గజం మల్లెపూలో విరజాజులో కొనేవాడు.

చూసేవాళ్ళకి పెద్ద మనిషిలా కొడుకు లేకపోయినా కోడలినీ మనవడినీ అపురూపంగా చూసుకుంటూన్నట్టు అద్భుతంగా నటించేవాడు.

రాత్రిళ్ళు మాత్రం కలర్ టీ.వీ.లో కావాలనే ఏదైనా అడల్ట్స్ ప్రోగ్రాం వస్తూంటే 'నీలవేణీ రా ప్రోగ్రాం బాగుందని' పిలిచేవాడు. పడుకునే ముందు రూం ఫ్రెష్‌నర్ స్ప్రే చేస్తే దోమలు పోతాయని అలా చేసేవాడు.


ఆయన చేసే ప్రతి పనికీ అంతిమ లక్ష్యం ఏమిటో స్పష్టంగా తెలిసిపోతూనే వుంది నీలవేణికి. మరో ఏడాదిపాటు ఏమీ జరగకుండా తను క్షేమంగా ఉండగలుగుతుందా అనే ప్రశ్న భయపెట్టిదామెని.

మామగారి వికారపు చేష్టల గురించి భర్తకి తెలియ చేస్తేనో... ఊహూ... లాభం లేదు. తండ్రి మీద వల్లమాలిన ప్రేమ తన భర్తకి... చెప్పినా నమ్మకపోవచ్చు. నమ్మినా సంసారం ఆ తర్వాత సుఖ సంతోషాలుండి తీరతాయనే గ్యారంటీ కూడా లేదు.

అలాగని తను ఉపేక్షిస్తే మామగారి ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉంది. ఏం చేయాలి? ఏం ప్లాన్ చేస్తే యీ ప్రమాదంలోంచి బయట పడచ్చు?

** ** ** **

"ఏం చేస్తే కోడల్ని లొంగ దీసుకోవచ్చు?" ఆలోచిస్తున్నాడు శివరావు. కానుకలకీ కబుర్లకీ లొంగిపోయేరకం కాదు నీలవేణి. తన విషయం పసికట్టినప్పటినించీ



జాగ్రత్తగా మసులుకుంటోంది. తను యింట్లో ఉంటే ఆమె పిల్లాడితో వీధి మెట్లదగ్గరగడిపేది. తను వీధిలో కొస్తే వంటింట్లోకి జారుకునేది. తన ఒక్కో ప్రయత్నం విఫలమవుతున్న కొద్దీ శివరావులో పంతం రెట్టింపవుతోంది. అసహనంతో రగిలిపోతున్నా తొందర పడదల్చుకోలేదతను. అందువల్ల మొత్తం చెడచ్చు. అందుకే కోడలిని రెచ్చగొట్టి వశపరచుకోవాలనే ప్లాన్‌ని ఆలోచించాడు.

ఓ సాయంత్రం హడావుడిగా వీసీఆర్‌నీ నాలుగు కేసెట్లనీ మోసుకొస్తున్న మావగారివేపు అనుమానంగా చూసింది నీలవేణి.

"మనకే. తెలిసిన ఫ్రెండ్ యింట్లో ఉంటే తెచ్చా. భోజనాలయ్యాక వీడియో కేసెట్స్ చూస్తూ హాయిగా కాలక్షేపం చేయవచ్చు" అన్నాడు శివరావు.

పాండవ వనవాసము, లవకుశ, సతీ సక్కుబాయి, పాండురంగమహత్యం కేసెట్స్‌ని చూసి తృప్తిగా నిట్టూర్చింది నీలవేణి.

నిజంగానే బోర్‌గా ఉందామెకి కూడా. హుషారుగా భోం చేశాక వచ్చి హాల్లో సోఫాలో కూచుంటూ అంది.

"పక్కింటి రేవతిని కూడా పిలుస్తాను. దానికి పాండవవనవాసంలో 'హిమగిరి సొగసులూ' పాటంటే ప్రాణం.

"వద్దొద్దు... హాయిగా మనింట్లో కూచుని మనం మాత్రమే చూడాలి" అన్నాడు శివరావు ఖండితంగా.

చిన్న బుచ్చుకున్నా చేసేదేమీలేక సోఫాలో కూచుండి పోయింది నీలవేణి. సినిమాలో లీనమైన పావుగంట తర్వాత హఠాత్‌గా స్క్రీన్ మీదపౌరాణికం సినిమాకి బదులు 'బ్లూఫిలిం' ప్రత్యక్షమయ్యేసరికి అదిరిపడిందామె.

మామగారు వీధి తలుపునీ కిటికీలనీ ఎప్పుడు మూసేశాడో గమనించని ఆమె కంగారుగా చుట్టూ చూసింది. ఏమి ఎరగనట్టు "అరే.. సినిమా మారి పోయినట్టుందే" అన్నాడేకానీ ఆపే ప్రయత్నం మాత్రం చేయటం లేదు.

జుగుప్సగా ఆయన వేపు చూసింది నీలవేణి.



రామకృష్ణ

అసలు పెద్దన్నయ్య ప్రారంభించడానికి ముందు ఓ జానపద చిత్రం చెయ్యాలని స్క్రిప్టు రెడీ చేశాం. ఈ లోగా పెద్దన్నయ్య సబ్జెక్టు తట్టడంతో ఇది స్టార్ట్ చేశాం. నాన్నగారి ఆశయాలకు అనుగుణంగా మా బానరులో సోషల్ పిక్చర్సు తోపాటు, పౌరాణికాలు, సెమీఫోక్‌లోర్సు అన్నీ చేస్తాం. అన్నయ్య కోసం చాలామంది నిర్మాతలు వెయిట్ చేస్తున్నారు. వెంటనే మా బానరులో అన్నయ్యచెయ్యడానికి డేట్సులేవు. కథ ఫైనలైజ్ అయ్యాక కథను బట్టి నటీనటుల ఎంపిక జరుగుతుంది. ప్రస్తుతం నేను ఒక కథ అనుకుంటున్నాను. తాత- కొడుకు - కూతురు - మనవడు ఇలా క్యారక్టర్ల మీద అల్లుతున్న ఫ్యామిలీ సబ్జెక్టు ఇది" అన్నారు తమ తదుపరి చిత్రం గురించి నందమూరి రామకృష్ణ.

- యం. నరసింహారావు.

"ఆపండి."

"బాగానే వుంది ఆపడం దేనికి అయినా చూడటానికి ఏ సినిమా అయితేనేం... అదిగో చూడు..." అంటున్నాడు క్రూడ్‌గా.

శివరావు ప్లాన్ అప్పటికి అర్థమైన నీలవేణి అసహ్యంగా ముఖం తిప్పుకుని విసురుగా లోపలికెళ్ళి పోబోయింది.

గభాల్న ఆమె చీర కొంగుని దొరక బుచ్చుకున్నాడాయన, పెద్దరికపు ముసుగులోంచి బయట పడుతూ.

"వదలండి" తీక్షణంగా చూస్తూ అంది కోపంగా.

"ఊహూ... ఆ సినిమాలో హీరోయిన్‌లా ఒక్కసారి కన్పించు వదిలేస్తా."

"ఛీ... సిగ్గు లేదూ.. వావీ వరసా లేకుండా..."

శివరావు గుంభనగా నవ్వాడు.

"తలుపులూ కిటికీలూ మూసేసిన గదిలో ఏం జరిగిందో బయటి ప్రపంచానికి తెలియదు. మరేం ఫర్వాలేదు..."

ఒక్క ఉదుటున చీరకొంగుని లాక్కుని లోపలికి పరిగెత్తి తలుపేసుకుని కొడుకుని కావులించుకుని భోరుమంది నీలవేణి. ఆమె మనసులో అగ్ని పర్వతంలాంటి ఆవేశం భగ్గుమంటోంది.

అరవయ్యేళ్ళ ముసలాడు... తనకి స్వయంగా మామగారు... తన భర్త తనకి రక్షకుడిగా ఉంచిన వాడే తనని కాటేయాలని చూస్తే ఏం చేయాలి?

తనని కాపాడేదిక్కెవరు?

ఆ రాత్రంతా ఏడుస్తూనే గడిపింది నీలవేణి. ఈ సంగతి బయటికి చెప్పుకోలేదు తన భర్తకి తప్ప. మధ్యలో తెలిస్తే భర్త తిరిగొచ్చేస్తాడు. అప్పుడు మామగారి బాధ తప్పిపోవచ్చుగానీ భర్త ఆశలు సగంలోనే విరిగిపోతయ్.. అలా కాదని ఎవరికీ చెప్పకుండా ఉంటే తను ఏమరుపాటుగా ఉన్న ఏదో క్షణంలో తన మీద పడేలా ఉన్నాడు ముసలాడు?

ఏం చేయాలి? కర్రా విరగకుండా పామూ చావకుండా ఉండాలంటే?

ఆ ప్రశ్నకి జవాబు రేవతి చెప్పిందా మర్నాటి మధ్యాహ్నం.

** ** ** **

తన కోడలు హఠాత్‌గా తనని చిరునవ్వుతో పలకరించడంతో ఉబ్బితబ్బిబ్బయి పోయాడు శివరావ్.

బ్లూ ఫిలిం చూశాక కోర్కెల తేనెతుట్టె కదిలిందని గర్వంగా లోలోపలే నవ్వుకున్నాడు కూడా. రెండ్రోజుల పాటు తన సరసాల కబుర్లాడిన కళ్ళతో ఒళ్ళంతా తడిమేసినా ఆమె అభ్యంతరం చెప్పకపోయేసరికి అదే గ్రీన్‌సిగ్నల్‌గా భావించి ఉక్కిరిబిక్కిరయిపోయాడు.

మూడో రోజు సాయంత్రం గభాల్న కోడలి చేయి పట్టుకున్నాడు కాఫీ గ్లాసుతో పాటుగా.

"ష్ వదలండీ ఎవరైనా చూస్తారు" గడుసుగా అంది.

ఆ మాటకే ముసలాడు అయిసైపోయాడు.

"మరెప్పుడు?"

"రాత్రికి..." అంది కినుక్కున నవ్వుతూ.

అంతే.

ఆ క్షణం నించీ చీకటి పడేదాకా పూలరంగడిలా మనసులోనే రొమాంటిక్‌ఫీట్స్

**ఆకలిగొన్న పులిలా శివరావు కళ్ళు నీలవేణి శరీరంలో అణువణువునీ దాహంగా తడమటం మొదలైంది.**

సాగిస్తూ ఉద్రేక పడిపోతున్నాడు శివరావు. స్నానం చేసి నీట్‌గా తయారై యింటిమేట్ స్ప్రే చేసుకున్నాడు. భార్యపోయిన పదహారేళ్ళ తర్వాత మళ్లీ ఆడదాని సుఖం... అదీ పాతికేళ్ళ యవ్వనంతో పిచ్చెక్కించేలా ఉన్న కోడలి పిల్లతో... శివరావు శరీరంలో నరాలు పురులు విప్పుకుంటున్నయ్.

"రాత్రికి తలుపు తెరిచే వుంచుతాను. పిల్లాడు పడుకోగానే వచ్చేయండి" అన్న నీలవేణి మాటలు శృంగార గీతాల్లా ధ్వనిస్తూంటే ఎగ్జయిట్ అవుతూ కోడలి గదిలోకి అడుగుపెట్టాడు.

జీరో బల్బ్ వెల్తురులో పిల్లాడు గోడవేపుకి తిరిగి పడుకోవటం కన్పించింది. పక్కనే తెల్లచీరలో అటుకేసి పడుకున్న నీలవేణి...

వణికే చేతులతో ఆమెని తాకాడు నెమ్మదిగా. ఆమె పక్కనే చోటు చేసుకుని పడుకుని ఎడమ చేతిని ఆమె వక్షం మీదకి కదలించాడు.

అంతే..

హఠాత్‌గా కళ్లు తెరిచిందామె. కళ్లు తెరుస్తూనే కెవ్వున అరిచింది.

ఒక్కసారిగా ఆమె అరిచేసరికి కన్‌ఫ్యూజ్ అవుతూ తలెత్తిన శివరావు బిత్తరపోతూ ఆమె ముఖంలోకి చూశాడు.

అక్కడున్న నీలవేణి కాదు... పక్కింటి రేవతి!

"దొంగ నచ్చినాడా... ముసల్నా కొడకా... దొంగలా గదిలోకి దూరి మీద చెయ్యేస్తావురా..." తిడ్తూనే కొట్టడం మొదలు పెట్టిందో కొడ్తూనే తిట్లని లంకించుకుందో తెలియదు.

అసలేమైందో గ్రహించేలోగానే రేవతి కుడికాలు మడిచి తన్నింది శివరావు కడుపులో... లుంగీ చుట్టుకుని చాప చుట్టలా నేల మీద పడిపోయాడు గజగజా వణికిపోతూ.

కిందపడ్డ అతడిని తిట్టిపోస్తూ కసిగా తంతోంది రేవతి ఫుట్‌బాల్‌లా ఎడాపెడా తాపులు తగులుతూంటే లుంగలు చుట్టుకుపోతున్నాడు.

"ఛూ... ఛ బతుకు చెడ.. నీ గురించి నా మొగుడికి చెప్పానో నీ తోలు తీసేస్తాడు. ఏదో నీలవేణికి తోడుగా పడుకుంటే అది బాత్‌రూం కెళ్లిందని అఘాయిత్యం చేయాలనుకున్నారా.. తోలు తీసేస్తారా ముసలాడా..."

ఏం తెలియనట్టు అప్పుడే పెరట్లోంచి లోపలికొస్తూన్న కోడలినీ రేవతినీ మార్చి మార్చి చూస్తున్న శివరావుకి క్షణాల్లో విషయం బోధపడింది. మరుక్షణం ముఖం పాలిపోయింది. రెండు చేతులూ జోడించాడు వదిలేయమంటూ.

ఛాతీ మీంచి కాలుని తీయకుండా ఖాండ్రించి ఉమ్మేస్తూ అంది రేవతి.

"మరోసారి నీ మగతనం చూపించాలనుకుంటే.. ప్రాణాలతో బ్రతకవ్ జాగ్రత్త..."

"ఎవరి మీదో" చెప్పకుండానే అర్థమైన శివరావుకుదేలైపోయాడు. రెండు చెంపలూ వేసుకుని నీలవేణి పాదాలు పట్టుకున్నాడు దీనంగా చూస్తూ.

** ** ** **

మర్నాడు మధ్యాహ్నం...

తనకా గ్రీన్‌సిగ్నల్ ఐడియా చెప్పి ఓదార్చిన రేవతికి మనస్ఫూర్తిగా... థేంక్స్ చెప్పుకుంది నీలవేణి. రాత్రి నిశ్చింతగా టేప్ రికార్డర్‌లో ఆ పూటే పోస్ట్‌లో వచ్చిన కేసెట్‌లో భర్త గొంతుని వింటోంది నిశ్శబ్దంగా.

"నీలవేణీ... యింకెంత.. ఏడాది గడిచేలోగా వచ్చేస్తాను... మా నాన్న తోడుగా ఉండగా భయం లేకుండా వున్నావు కదూ..."

వింటూన్న నీలవేణి పెదాల మీద అప్రయత్నంగానే చిరునవ్వు మెరిసింది.



నవ్వినా... నవ్వించినా... "ఆమె"కే చెల్లు
అందరి హృదయాల్లో ఆనందపు జల్లు
"ఆమెవరంటే" . . .
త్వరలో...
కార్టూనిస్ట్ రామకృష్ణ కోట్ల అందిస్తున్న
నవ్వుల ఫ్రీడమ్
మేడమ్
ఫోటో సీరియల్
సూరజ్ హౌసింగ్ కార్పొరేషన్
డా॥ కుసుమ సంతాన సాఫల్యతా కేంద్రం
అశ్విని హోమియో & ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
శ్రీ చక్ర సిమెంట్స్